# తలనొప్పి తగ్గడానికి వేల రూపాయల వైద్యమా?

కె.ఆర్.కె. మోహన్ కథ

# బంగారు పిచ్చుక

"యస్... డాక్టర్ ప్రదీప్ స్పీకింగ్"

"డాక్టర్‌గారూ... నేను సేఠ్ శంకర్‌లాల్ మాట్లాడుతున్నాను. మీరు వెంటనే మా ఇంటికిరావాలి. మా అబ్బాయి ఉన్నట్లుండి కళ్ళు తిరిగి పడిపోయాడు. పిలిచినా పలకడంలేదు. నాకు చాలా భయంగా ఉంది, మీరు వెంటనే రావాలి".

"ఇంతకీ ఏ అబ్బాయి?"

"మా పెద్దవాడే... కిషోరీలాల్"

"సరే. నేనిప్పుడే బయలుదేరుతున్నాను. మీరేమీ కంగారుపడకండి. చెమటలు పడ్తున్నట్లయితే చల్లని నీళ్ళలో గుడ్డని ముంచి ముఖం తుడుస్తూ ఉండండి. అరికాళ్ళకి నూనె, పసుపు కలిపి మర్దన చేయండి. గ్లూకోజ్ నీళ్ళు కొద్దికొద్దిగా చెంచెతో నోటిలో పోస్తుండండి; నేను వచ్చేలోగా ఈ పనులు చేస్తుండండి. మీరు మాత్రం అనవసరంగా కంగారుపడకండి నేను వచ్చేస్తున్నాను""అలాగే డాక్టర్‌గారు... మీరు వచ్చే దాకా మా ప్రాణాలు ప్రాణాలుగా ఉండవు."

"డోన్ట్‌వర్రీ... ఐ యాం కమింగ్" ఫోన్ పెట్టేశాడు డాక్టర్ ప్రదీప్.

* * *

సేఠ్ శంకర్‌లాల్ కోటీశ్వరుడు. తరతరాలుగా చేస్తున్న బంగారం వ్యాపారం ఇతని హయాంలో మూడుపువ్వులు, ముప్పయ్యారు కాయలుగా విస్తరించింది. బంగారం ధర రోజురోజుకీ థర్మామీటర్లో పాదరసం పైకి పాకినట్లు పెరిగిపోతుండడంతో అతని దగ్గర సాక్షాత్తూ



బంగారం పంట పండుతున్నట్లే అయింది. సేఠ్ గారికి ఫామిలీ డాక్టర్, డాక్టర్ ప్రదీప్. ఇంట్లో ఎవరేనా గట్టిగా తుమ్మినా, చిన్నగా దగ్గినా, వెంటనే ఆయన్ని పిలిపిస్తారు. ఆయన చేసే వైద్యం ఖరీదు ఎంత తక్కువైనా ఘనంగానే ముట్టచెప్తారు. పైగా ప్రతి దీపావళికీ పండుగవంకతో, నగదు కానుకలు విశేషంగా సమర్పిస్తుంటారు.

అందుకనే బంగారు పిచ్చుక వంటి సేఠ్ దగ్గర్నుంచి ఫోన్ వచ్చిందంటే రెక్కలు కట్టుకుని వాలుతాడు డాక్టర్ ప్రదీప్.

శంకర్‌లాల్ పెద్దకొడుకు కిశోరీలాల్‌కు ఇరవైయేళ్ళుంటాయి. మంచి ఒడ్డూ పొడుగూ, స్ఫురద్రూపిగా ఉంటాడు. డిగ్రీ పూర్తి చేశాక తండ్రికి వ్యాపారంలో అండగా ఉన్నాడు. మనిషిని చూస్తే ఏ విధమైన వ్యాధి ఉన్నట్లనిపించదు. అటువంటివాడు అకస్మాత్తుగా కళ్ళు తిరిగిపడి పోయాడంటే "పుచ్చిపోయే డబ్బున్న వీళ్ళకి ఆరోగ్యాలు ఎందుకు బాగుండవో!" అనిపించింది డాక్టర్ ప్రదీప్‌కి. తన ప్రక్క స్థలంలో ఇళ్లు కడ్తున్న లంబాడీ కూలీలు కళ్ళముందు మెదిలారు డాక్టర్ ప్రదీప్‌కి. వాళ్ళెవరూ జన్మలో మజ్జిగగాని, నెయ్యిగాని రుచిచూసి వుండరు. ఇంత జొన్న కూడు, ఓ ఉల్లిపాయ, ఓ పచ్చిమిరపకాయ లేదా ఇంత మిరపకాయ కారం ఇదీ వాళ్ళ అన్నం. అప్పుడప్పుడు చవగ్గా దొరికే మేక పేగులు, గొర్రె పేగులు వంటివి, వాటిని సంపన్నులు కొనరు కనుక చవగ్గా దొరకుతాయి. ఇటువంటి తిండితింటూ వారు ఎంత బలంగా ఉంటారు! ఎప్పుడూ రోగం రోష్టూ వచ్చినట్టు కూడా అనిపించదు. ఎంత మండు టెండలోనైనా అలుపు ఎరగకుండా పనిచేస్తారు. మనకి గట్టిగా రెండు పారల మట్టి తవ్వేసరికి కాళ్ళూచేతులూ పట్టేస్తాయి. కీళ్ళు సడలుతాయి. కళ్ళు తేలిపోతాయి. ఇంతమంచి తిండీ, ఇంత ఖరీదైన తిండీ తినేవాళ్ళకి ఆరోగ్యం లేకపోవడమేమిటో! డబ్బుతో కొనలేని వస్తువు ఏదన్నా వుంటే అది ఆరోగ్యమేనేమో ననిపించింది ప్రదీప్‌కి.

సేఠ్ శంకర్‌లాల్ ఇళ్ళు రావడంతో ప్రదీప్ ఆలోచనలో అడ్డుకట్టపడింది. కారు దిగి వడివడిగా లోనికి వెళ్ళాడు. ఆయన కోసమే ఎదురుచూస్తున్న శంకర్‌లాల్ ఎదురువెళ్ళాడు.

"అబ్బాయి ఎలా ఉన్నాడు?" నడుస్తూనే అడిగాడు డాక్టర్.

"ఎందుకో బాగా నీర్సంగా ఉన్నాడు డాక్టర్‌గారూ పిలిస్తే 'ఊః...ఊః' అని పలుకుతున్నాడే కాని మాట్లాడడంలేదు. మగతగా ఉన్నాడు" అన్నాడు సేఠ్ జీ ఆందోళనగా. డాక్టర్‌గారు పేషెంట్ దగ్గరికి రాగానే గదిలో ఉన్న వాళ్ళు బయటకువచ్చి తలుపు దగ్గర ఉండిపోయారు. శంకర్‌లాల్ భార్య ఆదుర్దాగా లోపలికి చూస్తుండసాగింది. డాక్టర్ ప్రదీప్ పల్స్, టెంపరేచర్, బి.పి అన్నీ చూసి నోట్‌చేసుకున్నాడు. కళ్ళు క్రిందకి లాగిచూశాడు. క్రింది పెదవి క్రిందికి లాగీ పై పెదవి పైకి ఎత్తి చూశాడు. పొట్టనొక్కి చూశాడు. పొత్తికడుపు మోగించి చూశాడు. అరచేతులు, వేలిగోళ్ళు పరిశీలించాడు. తప్ప తాగి పడిపోలేదు కదా అని ముఖం దగ్గరగా తన ముఖం తీసుకువెళ్ళి ఏమైనా త్రాగుడు వాసన వస్తుందా అని చూశాడు. పరీక్షలన్నీ అయ్యాక "ఇలా ఎప్పటినుండి ఉన్నాడు? అసలు ఏం జరిగింది?" అని అడిగాడు ప్రదీప్.

"ఈరోజు ఆదివారం కదా. దుకాణం బంద్. స్నేహితులతో కలిసి మార్నింగ్

షోకి వెళ్లాడు. వచ్చాక నాకు ఆకలిలేదు. బయటే భోంచేశాను'' అని అన్నం తినలేదు. తర్వాత ''తలనెప్పిగా ఉంది. కాసేపు పడుకుంటాను. ఎవరేనా వచ్చినా లేపొద్దు అన్నాడు. సెలవు రోజున వాడికోసం ఎవరోఒకళ్ళు వస్తుండడం మామూలే. పేపరు చదువుతూ పడుకున్నాడు. నిద్రపట్టడానికి పేపర్నో, పుస్తకాన్నో చదువుతూ నిద్రపోవడం వాడికి అలవాటే. మధ్యలో ఓసారి వాళ్ళమ్మని పిలిచి మంచినీళ్ళు అడిగాడు. ఆమె నీళ్ళు తెచ్చాక ఏదో మాత్ర వేసుకుని పడుకున్నాడు. తర్వాత కళ్ళు మూసుకుని పడుకున్నాడు. కొంతసేపటికి మగత నిద్రలో మూలుగులు మొదలుపెట్టాడు. పిలిచినా పలకలేదు. ఎంతోసేపు పిలిస్తే ''ఊ..ఊ..'' అని మళ్ళీ పడుంటున్నాడు. కళ్ళు తెరవాలని ప్రయత్నం చేస్తున్నాడు కాని తెరుచుకోవడంలేదు'' అంటూ సవివరంగా చెప్పాడు సేఠ్.

''అబ్బాయికి మందులు వేసుకోడం అలవాటా?''

''వాడికి తలనొప్పి తరచుగానే వస్తుంటుంది. అది వచ్చినప్పుడు ఏవో మాత్రలు వేసుకుంటూనే ఉంటాడు. అదుగో ఆ టేబుల్ మీద చూడండి ఎన్నిరకాల మందులున్నాయో'' అంటూ అటు చూపాడు.

అక్కడికి పోయిచూశాడు డాక్టర్ ప్రదీప్. ఆ టేబుల్ మీద అనాల్జిన్, అనాసిన్, ఆస్ప్రిన్, సారిడాన్‌వంటి తలనొప్పి మాత్రలు. డైజీన్, జెలూసిల్‌వంటి అజీర్తిని తొలగించే మాత్రలూ, సిరప్‌లూ ఉన్నాయి. మరికొన్ని టానిక్‌లు ఉన్నాయి.

వాటిని చూస్తూ ''హు.. ఇంత కోటీశ్వరుడి బిడ్డడికీ తిన్నది అరగదు. టానిక్‌లు తీసుకోందే బలం రాదు'' అని మనసులోనే అనుకున్నాడు ప్రదీప్. గదిని నలువైపులా కలియచూశాడు. కిశోరీలాల్ మంచం



పక్కనే వున్న స్టూల్ మీద పేపర్ మడిచిపెట్టి ఉంది. దానిని తీసి చూశాడు డాక్టర్ ప్రదీప్. అది ఆనాటి "హిందూ" పేపర్. ఆదివారం కావడంతో సప్లిమెంట్‌తో బోలెడన్ని ప్రత్యేక వ్యాసాలతో ఉంది. ఆ రోజు వచ్చిన సైన్స్ వ్యాసాలలో ముఖ్యమైనవి వైద్యరంగానికి సంబంధించినవి. వాటిని ఒక్కసారి చూసి తిరిగి పేపర్ని అక్కడే ఉంచేసాడు. ఆ తర్వాత మెడికల్ కిట్ తీసి ఏదో ఇంజక్షన్ ఇచ్చాడు. తర్వాత "చూడండి. గదిలో ఈ ఎయిర్‌కూలర్ ఆపేయండి. మీడియం మీద పెట్టి ఫాన్ వేయండి. గది కిటికీలు శుభ్రంగా తెరవండి. అబ్బాయికి ఒక ఇరవై నిమిషాలలో తెలివొస్తుంది. ఆ తర్వాత పల్చగా హార్లిక్స్ కలిపి అందులో గ్లూకోజ్ వేసి ఇయ్యండి. ఇప్పుడు నేనిస్తున్న మాత్ర ఒకటివేయండి. ఆతర్వాత ప్రతి ఆరుగంటలకీ ఒకటి చొప్పున రెండు మాత్రలు వేయండి. డోన్ట్‌వర్రీ హి విల్ బి ఆల్‌రైట్" అంటూ కిట్‌లోంచి ఏవో మాత్రలు తీసి శంకర్‌లాల్‌కి ఇచ్చాడు డాక్టర్ ప్రదీప్. తర్వాత కిట్ సర్దుకుని చేతిలోకి తీసుకుని బయటకు వచ్చాడు.

"డాక్టర్‌గారూ. అబ్బాయికి తెలివొచ్చేదాకా ఇక్కడే ఉండండి. మీరుంటే మాకు ధైర్యంగా ఉంటుంది" అన్నాడు సేట్ జీ. ప్రదీప్ వాచివంక చూసుకుంటూ "ఊ.. అర్జంట్ కాన్ఫరెన్స్‌కి అటెండ్ అవాలి! సర్లెండి. మీరు కంగారుపడ్తున్నారు కనుక ఉండిపోతాను. దానికి ఆలస్యంగా వెళ్తాను. ఇక్కడెందుకు రండి బయట కూర్చుందాం" అంటూ గదిలోంచి బయటకువచ్చాడు. వెనకాలే వచ్చాడు సేట్ శంకర్‌లాల్. వాళ్ళు బయటకు వచ్చాక సేట్ జీ భార్య లోపలికి వెళ్ళి కిటికీలు తీసి ఎయిర్‌కూలర్ ఆఫ్‌చేసి, మీడియం మీద ఫ్యాన్ పెట్టి, కొడుకు ప్రక్కన కూచుంది. ఎంతైనా మార్వాడీ వనిత కదా! వాళ్ళకి ఘోషా ఉంటుంది. పర పురుషులతో మాట్లాడరు. మేలి ముసుగు పైకెత్తరు. డాక్టర్ ప్రదీప్, శంకర్‌లాల్ డ్రాయింగ్ రూంలో కూర్చున్నారు. "మా అబ్బాయికి ఏమైంది డాక్టర్‌గారూ?" అడిగాడు శంకర్‌లాల్ ఆందోళనతో.

"ఎందుకో మెంటల్‌గా బాగా ఎగ్జర్ట్ అయినట్లనిపిస్తోంది. కంగారు పడవలసిందేమీ లేదనుకోండి. అయినా ఎందుకేనా మంచిది. రేపు డయాగ్నాస్టిక్ సెంటర్‌కి తీసుకువెళ్ళి అవసరమైన పరీక్షలన్నీ చేయిస్తాను. అది నా ఫ్రెండ్ విజయకుమార్‌దే. అతను ఫారిన్ రిటర్న్‌డ్. మంచి ఎక్స్‌పర్ట్. పెద్ద పెద్ద డాక్టర్లు కూడా తమ కేసుల్ని అతనికి రిఫర్ చేస్తుంటారు. అతను నా ఫ్రెండ్ కాబట్టి నా కేసు విషయంలో మరింత శ్రద్ధ తీసుకుంటాడు. అఫ్‌కోర్స్ అక్కడ ఛార్జీలు కొంచెం ఎక్కువగా ఉంటాయనుకోండి. ఐనా ఇటీజ్ వర్త్. అఫ్‌కోర్స్ మనీ ఈజ్ నాట్ ఏ ప్రాబ్లెం టు యు" అన్నాడు ప్రదీప్.

"డబ్బుదేముంది డాక్టర్‌గారు. నా సంగతి మీకు తెలుసుగా. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు. మా అబ్బాయి క్షేమంగా ఉండడమే నాకు కావాలి. మీరు దగ్గరుండి వైద్యం చేయిస్తే నాకు కొండంత ధైర్యం"

అన్నాడు శంకర్‌లాల్.

కొంచెం సేపటికి లోనించి కబురొచ్చింది అబ్బాయికి తెలివి వచ్చిందని, మాట్లాడుతున్నాడని.

"నేను చెప్పలేదా... కమాన్... లెటజ్ సి" అంటూ లేచాడు ప్రదీప్. ఆనందంతో కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి శంకర్‌లాల్‌కి. కృతజ్ఞతా దృక్కులతో డాక్టర్‌వంక చూస్తూ ఆయన వెనకాలే వెళ్ళాడు. కిశోరీలాల్ కళ్ళు తెరిచిచూస్తున్నాడు. డాక్టర్‌గారిని చూడగానే చిరునవ్వు నవ్వి, చేతులెత్తి నమస్కారం చేయడానికి ప్రయత్నించాడు. "డోన్ట్ బాదర్ మై బాయ్ ఇప్పుడెలా ఉంది?" అన్నాడు ప్రదీప్ తల నిమురుతూ.

"నీరసంగా ఉంది డాక్టర్‌గారూ"

"అసలేం జరిగింది"


"ఈ రోజు మధ్యాహ్నం సినిమా చూసి ఫ్రెండ్స్‌తో హోటల్లో భోజనం చేశాను. అది కొంచెం హెవీ అయింది. అది పడలేదో ఏమో ఇంటికి వచ్చాక బాగా తలనెప్పివచ్చింది. రెండు 'అనాల్జిన్' టాబ్లెట్స్ వేసుకుని నిద్రపోదామనుకుని పేపరు చదవడం మొదలుపెట్టాను".

"పేపర్లో ఏమి చదివావు?"

"ఇప్పుడు వస్తున్న డ్రగ్స్‌లో ఎన్నో పాయిజనల్‌వి ఉన్నాయంటూ వాటిని గురించిన మెడికల్ ఆర్టికల్ చదివాను. తర్వాత కొంతసేపటికి గుండెల్లో బాగా నొప్పి వచ్చినట్లనిపించింది. ఊపిరి బిగదీసుకు పోతున్నట్లనిపించింది. తలంతా దిమ్ముగా, కళ్ళు తిరిగిపోతున్నట్లనిపించింది. లేచి అమ్మా అని పిలుద్దామనుకున్నాను. లేవలేకపోయాను. నోటమ్మట మాటకూడా రాలేదు. ఆ తర్వాత ఏమయిందో నాకు తెలియదు" అంటూ హీనస్వరంతో చెప్పాడు కిశోరీలాల్. "ఇప్పుడెలా ఉంది?"

"బాగానే ఉంది డాక్టర్‌గారూ...కాకపోతే బాగా నీర్సంగా ఉంది." "గుండెనొప్పి, తలదిమ్ము, ఊపిరి బిగపట్టడం అవన్నీ ఎలా ఉన్నాయి?" "అవేవీ లేవు సార్. అంతా మామూలుగా ఉంది."

"వెరీగుడ్. నథింగ్ టు వర్రీ. బాగా



దైవం

"అదేవిటోయ్ సీతాపతి... బట్టలు నువ్వు వుతుకుతున్నావ్... మీ ఆవిడ వూళ్ళో లేదా?" అడిగాడు జగన్నాథం.

"వూళ్ళోనేవుందోయ్... సినిమాకి వెళ్ళింది" చెప్పాడు విశ్వనాథం.

"ఏ సినిమాకి"

"పతియే ప్రత్యక్ష దైవం" చెప్పాడు విశ్వనాథ్

—కాట్రగడ్డ వెంకట్రావు (ఆకునూరు)

రెస్టు తీసుకో. యువిల్ బి ఆల్ రైట్. రేపు వచ్చి నిన్ను స్పెషలిస్టు దగ్గరికి తీసుకెళ్తాను. నిజానికి అది అవసరం లేదనుకో. అయినా మన తృప్తికోసం శంఖంలో పోస్తేనే కాని తీర్థం కాదంటారు చూడు. అలా అన్నమాట. వాళ్ళు చెప్తే మనకేదిగులుండదు ఓ.కె.?''

''అలాగేసార్''

''సేఠ్ జీ నేను వెళ్ళివస్తాను. నేను చెప్పినట్లు చేయండి. అబ్బాయికి ఏమీలేదు. హాయిగా ఉన్నాడు. నేను రేపు పదిగంటలక్కొచ్చి తీసుకెళ్తాను'' అని సెలవు తీసుకున్నాడు ప్రదీప్.

మర్నాడు పొద్దునే ఠంచన్‌గా పదిగంటలకు డాక్టర్ ప్రదీప్ సేఠ్ శంకర్‌లాల్ ఇంటికి వచ్చాడు. దగ్గరుండి కిశోరీలాల్‌ను డయాగ్నస్టిక్ సెంటర్‌కి తీసుకు వెళ్ళి డాక్టర్ విజయకుమార్‌కి పరిచయం చేశాడు. "విజయ్ ఈ అబ్బాయి మా ఫామిలీ ఫ్రెండ్ సేఠ్ శంకర్‌లాల్ కుమారుడు ఆయన తెలుసుగా. లీడింగ్ బులియన్ మర్చంట్. ఇతను నిన్న ఎందుకో ఉన్నట్లుండి అన్ కాన్షస్ అయిపోయాడు. అఫ్‌కోర్స్ నేను ఇంజక్షన్ ఇచ్చాక తెలివి వచ్చిందనుకో. అయినా ఎందుకైనా మంచిది, నీ దగ్గర టెస్టులన్నీ చేయిస్తే బాగుంటుందని తీసుకొచ్చాను'' అంటూ పరిచయం చేసాడు.

''ఓ ష్యూర్... ఇటీజ్ మై డ్యూటీ. కమాన్ మై బాయ్ ఉయ్ ఆర్ ఆల్ హియర్ టు హెల్ప్ యు'' అంటూ కిశోరీలాల్ భుజం మీద ఆప్యాయంగా చేయివేసి తీసుకువెళ్ళాడు. లేబొరేటరీలోకి తీసుకువెళ్ళి ''బ్లడ్ యూరియా, బ్లడ్ షుగర్, ఇఎస్ఆర్ కేంట్, యూరిన్ ఎనాలిసిస్, స్టూల్స్, స్లైం, ఇసిజి వంటి సమస్తమైన ఆధునిక టెస్టులన్నీ చేయడానికి బ్లడ్, యూరిన్ వగైరాలు తీసుకున్నాడు. రెండురోజుల్లో రిపోర్టులు వస్తాయనీ అప్పటి వరకు ఫలానా మందులు వాడమనీ ఏవోరాసి ఇచ్చాడు.

* * *

మూడోరోజున తిరిగి కిశోరీలాల్‌ని వెంటపెట్టుకుని డాక్టర్ విజయ్‌కుమార్ దగ్గరకు వెళ్ళాడు డాక్టర్ ప్రదీప్.

రిపోర్టులన్నీ సిద్ధంగా ఉన్నాయి. వాటన్నిటినీ నైస్‌గా వేటికవి ట్రాన్స్‌పరెంట్ ప్లాస్టిక్ కవర్లలో పెట్టాడు. డాక్టర్ విజయ్‌కుమార్ వారిని సాదరంగా ఆహ్వానించాడు. రిపోర్టులన్నీ స్టడీ చేశాను. ప్రత్యేకించి ఎబ్‌నార్మల్‌గా ఏదీలేదు. "అయినా మీ రొక్కసారి డాక్టర్ దేశాయిని కన్‌సల్ట్ చేస్తే బాగుంటుంది. హి ఈజ్ హైలీ క్వాలిఫైడ్. హి ఈజ్ ఎ ఫెలో ఆఫ్ మెన్ వెస్ట్రరన్ యూనివర్సిటీస్. ఆయన ఒపీనియన్‌కి తిరుగు ఉండదు" అన్నాడు. "ఓ.కె. అలాగే చేద్దాం" అన్నాడు డాక్టర్ ప్రదీప్.

"యువర్ బిల్ ప్లీజ్" అన్నాడు డాక్టర్ ప్రదీప్.

''ఓ దటీజ్ జస్టు ఫార్మల్'' అంటూ బిల్లున్న కవరు చేతికిచ్చాడు. అందులో 2475 రూపాయలకు బిల్ ఉంది. మారుమాట్లాడకుండా ఆ మొత్తానికి

చెక్ రాసి ఇచ్చేసాడు కిశోరీలాల్.

* * *

మర్నాడు డాక్టర్ దేశాయి దగ్గరికి కిశోరీలాల్‌ను తీసుకువెళ్ళాడు ప్రదీప్. ఆయన్ని చూడగానే "హలో డాక్టర్ ప్రదీప్ హౌ ఆర్ యూ?" అని పలకరించాడు డా. దేశాయి. ఫైన్ థాంక్యూ అని డా. విజయ్‌కుమార్ రెఫరెన్స్ లెటర్ ఇచ్చి కిశోరీలాల్‌ను పరిచయం చేశాడు. డాక్టర్ దేశాయి ఆ రిపోర్టులు చూసి "ఒ.కే. మీరు ఇరవై నాలుగు గంటలు నా నర్సింగ్‌హోంలో అబ్జర్వేషన్‌లో ఉండండి. దాని తర్వాత నా ఒపీనియన్ చెప్తాను" అన్నాడు. ఆ రోజే నర్సింగ్‌హోంలో ఎడ్మిట్ అయ్యాడు కిశోరీలాల్. అబ్జర్వేషన్ అయిన తర్వాత ఆ మర్నాడు తన ఒపీనియన్ చెప్తానన్నాడు.

* * *

"సూపర్ స్పెషలిస్టు" ఒపీనియన్ కోసం డాక్టర్ ప్రదీప్ కిశోరీలాల్‌ను వెంటపెట్టుకుని డాక్టర్ దేశాయి యఫ్.ఆర్.సి.యస్ ఎట్‌సెట్రా దగ్గరకి వెళ్ళాడు.

ఆయనో పెద్ద రిపోర్టును బోలెడంత మెడికల్ టెర్మినాలజీతో తయారుచేసాడు. మీరు కంగారు పడనవసరం లేదు. కాంప్లికేట్ అయ్యే సిమ్టంస్ కొన్ని ఉన్నాయి కాని మీరు టైముకే వచ్చారు కనుక ఈజీగా తగ్గిపోతుంది. ఆలస్యం అయితే హార్ట్‌కి, బ్రెయిన్‌కి ఎఫెక్ట్ అవవచ్చు. బట్ యూ ఆర్ వెల్ ఇన్ టైం. ఈ మందులు ఒక నెల రోజులు వాడండి" అంటూ ఒక డజను మందుల పేర్లున్న లిస్టును చేతిలో పెట్టాడు. థాంక్యూ... డాక్టర్... మీ మాటలతో మాకు ఎంతో ధైర్యం వచ్చింది. చూశావా కిశోరీ. డాక్టర్‌గారు ఏం భయం లేదంటున్నాడు "అన్నాడు డాక్టర్ ప్రదీప్.

డాక్టర్‌గారు కాలింగ్‌బెల్ నొక్కగానే లాబ్ అసిస్టెంట్ బిల్ ఉన్న కవరు తీసుకువచ్చాడు. ఆ కవరు తెరిచి చూసి రెండువేల రూపాయలకి చెక్‌రాసి ఇచ్చాడు కిశోరీలాల్. పెద్దపెద్ద డాక్టర్లంతా ట్రీట్ చేయడంతో ఎంతో పెద్ద జబ్బు తగ్గిందని మురిసిపోయారు కిశోరీలాల్, శంకర్‌లాల్ దంపతులు. ఏడుకొండలవాడి మొక్కు



## షార్ట్ సర్క్యూట్

'షార్ట్ సర్క్యూట్' అంటుంటారు చాలామంది. అలా అనేవారిలో చాలా మందికి దాని అర్థం తెలీదు. తీగెల ద్వారా కరెంటు ప్రవహించినప్పుడు వేడి పుడుతుంది. ఇది క్రమం తప్పినప్పుడు తీగెల్లో కరెంటు ప్రవాహం పెరిగిపోయి వేడిస్థాయి విపరీతంగా పెరుగుతుంది. వేడి పెరగడం వలన తీగెల మీదున్న ఇన్సులేషన్ దెబ్బతినడమో, కాలిపోవడమో జరుగుతుంది. దీనివలన ఫ్యూజ్, మెట్రల్ తీగెలు ఒకదానికి మరొకటి తగులుతాయి. అలా తగలడం వల్లనే ప్రమాదాలు జరుగుతాయి.

తీర్చుకోడానికి ముహూర్తాలు చూడసాగాడు సేఠ్ జీ.

* * *

హోటల్ స్కై-హైట్స్‌లో డాక్టర్లు ప్రదీప్, విజయ్ కుమార్, దేశాయ్ లు బ్రహ్మాండంగా పార్టీ చేసుకుంటున్నారు. విస్కీ సీసాలు ఖాళీ అయిపోతున్నాయి.

"డాక్టర్ ప్రదీప్ బంగారు పిచికనుపట్టాడు. ఇటువంటి కేసులు నెలకో నాలుగు వస్తేచాలు, చూస్తుండగా లక్షాధికారులైపోవచ్చు" అన్నాడు డాక్టర్ దేశాయి.

"ఏ జబ్బులేని వాడిని బెదరకొట్టి ఐదువేలుపైన చిలుం వదిలించాడు"అన్నాడు విజయ్." వాడు మధ్యాహ్నం సినిమా చూసి హోటల్లో బాగా తిని వచ్చాడు. అది అరక్క తలనెప్పి వచ్చింది. అలవాటుగా తలనొప్పి పోడానికి రెండు అనాల్ జిన్ టాబ్లెట్స్ వేసుకున్నాడు, దాని తర్వాత హిందూలో పడ్డ ఆర్టికల్ లో 'అనాల్ జిన్' ప్రాణాంతకమైనదనీ, దానిని విదేశాలలో నిషేధించారనీ చదివాడు. దాంతో కంగారుపడిపోయి తన కేదో అయిపోతున్నట్లు ఊహించుకున్నాడు. ఆ ఊహ చాలా బలీయమై స్పృహకోల్పోయాడు. నేను ఇదంతా గ్రహించి సేఠ్ తృప్తి కోసం ఎన్నో పరీక్షలు చేస్తున్నట్లు హడావిడి చేశాను. అజీర్తి పోగొట్టే ఎంటాసిడ్ టాబ్లెట్స్ ఇచ్చాను. నాకూ డాక్టర్ విజయ్‌కీ ఉన్న ప్రొఫెషనల్ అండర్ స్టాండింగ్ మూలంగా టెస్టుల కోసం ఆయన దగ్గరకే తీసుకువచ్చాను" అంటూ గొప్పలు చెప్పుకొన్నాడు డాక్టర్ ప్రదీప్.

"అలాగే నాకూ డాక్టర్ దేశాయికీ వున్న బిజినెస్ అండర్ స్టాండింగ్ ప్రకారం ఆయన దగ్గరకి నేను రిఫర్ చేశాను" అంటూ మరో బాటిల్ ఓపెన్ చేశాడు డాక్టర్ దేశాయ్. ఆ తర్వాత ప్రదీప్‌కి ఇయ్యవలసిన కమీషన్ డాక్టర్ విజయకుమార్ ఇచ్చేశాడు. డాక్టర్ విజయ్ కి రావలసిన కమీషన్‌ను డాక్టర్ దేశాయి పే చేశాడు. సిండికేట్ సభ్యులు ముగ్గురు మరో బంగారు పిచ్చుకదొరకాలని కోరుకుంటూ ఛీర్స్ చెప్పుకున్నారు.

